# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ జనవరి 17 శుక్రవారం 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 179

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


**తాను ఆదేశాలు ఇచ్చినప్పటికీ నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని మాజీ మంత్రి కేటీఆర్ ఈడీ అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది.**



# అక్రమాలకు తావు లేదు

**దురుద్దేశం కూడా లేదు**

**ఫార్ములా-ఈ ఆపరేషన్స్‌కు డబ్బు చెల్లించాలని చెప్పా**

**నిబంధనల మేరకు నడుచుకోవాల్సింది అధికారులే**

**ఈడీ విచారణలో స్పష్టం చేసిన కేటీఆర్**

హైదరాబాద్: తాను ఆదేశాలు ఇచ్చినప్పటికీ నియమ నిబంధనల ప్రకారం నడుచుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని మాజీ మంత్రి కేటీఆర్ ఈడీ అధికారులకు చెప్పినట్లు తెలుస్తోంది. ఫార్ములా–ఈ ఆపరేషన్స్(ఎఫ్ఈవో)కు డబ్బు చెల్లించాలని చెప్పింది తానేనని ఒప్పుకొన్న ఆయన.. మిగతా వ్యవహారం పర్యవేక్షించాల్సింది సంబంధిత అధికారులేనని స్పష్టం చేసినట్లు సమాచారం. విదేశీ సంస్థకు నిధుల చెల్లింపు విషయంలో ఆర్బీఐ అనుమతి తీసుకోకపోవడం సమన్వయలోపం వల్ల జరిగిందే తప్ప ఇందులో ఎలాంటి దురుద్దేశం లేదని చెప్పినట్లు తెలియవచ్చింది. ఫార్ములా–ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు గురువారం మాజీ మంత్రి కేటీఆర్‌ను నిధుల మళ్లింపు, ఫెమా ఉల్లంఘన అంశాలపై ప్రశ్నించారు. ఈడీ సంయుక్త సంచాలకులు రోహిత్ ఆనంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం కేటీఆర్‌ను విచారించి ఆయన వాంగ్మూలం నమోదు చేసింది. ఫార్ములా–ఈ రేసు నిర్వహణ కోసం నిబంధనలకు విరుద్ధంగా నిధులు చెల్లించడం, ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశాలకు డబ్బు బదిలీ చేయడంపై అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) కేసు నమోదు చేయగా.. ఇందులో నిధుల మళ్లింపు, ఫెమా ఉల్లంఘనలకు సంబంధించి ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా కేటీఆర్ తన న్యాయవాదితో కలిసి గురువారం ఈడీ విచారణకు హాజరయ్యారు. అయితే న్యాయవాదిని మరో గదిలో కూర్చోబెట్టి.. కేటీఆర్‌ను విచారించారు. ఉదయం 10.30 గంటల ప్రాంతంలో కార్యాలయంలోకి వెళ్లిన ఆయన సాయంత్రం 6.30 గంటలకు బయటకు వచ్చారు. భోజన విరామం మినహా మిగిలిన సమయమంతా ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయంలో విచారణ అనంతరం.. బయట మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి కేటీఆర్. చిత్రంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, దాసోజు శ్రవణ్, కాలేరు వెంకటేశ్, మాగంటి గోపీనాథ్, గంగుల కమలాకర్, తాటికొండ రాజయ్య తదితరులురాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించే ఉద్దేశంతోనే ఫార్ములా–ఈ రేసు నిర్వహణ తలపెట్టామని, ఇలాంటి అవకాశం కొద్ది నగరాలకే వస్తుందని, సమయాభావం వల్ల రెండో రేసు నిర్వహణకు సంబంధించి అవసరమైన అనుమతులు తీసుకోలేదని ఈడీ అధికారులకు కేటీఆర్ చెప్పినట్టు సమాచారం. సమయం మించిపోతుండటంతో నిర్వహణ సంస్థ ఎఫ్ఈవో తొందరపెట్టిందని, గడువులోపు ఫీజు చెల్లించకపోతే హైదరాబాద్‌ను తప్పిస్తారనే ఉద్దేశంతోనే ఆగమేఘాల మీద సొమ్ము చెల్లించాల్సి వచ్చిందని, ఉన్న కొద్దిపాటి సమయంలో మంత్రిమండలి అనుమతి తీసుకోవడం సాధ్యం కాలేదని చెప్పినట్లు తెలిసింది. ఒక్కోసారి అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ఇలా చేయడం పరిపాటి అని, గతంలో కూడా అనేక సందర్భాల్లో ఇలా చేశారని పేర్కొన్నట్లు సమాచారం.



# ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం రేవంత్

**కేంద్రమంత్రులతో వరుస భేటీలు**

**అటవీభూముల బదలాయింపుపై బూపేంద్రయాదవ్‌తో ప్రస్తావన**

**తెలంగాణలో ఏడాదిలోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలిచ్చాం**

**రూ.21 వేల కోట్ల**

**రుణమాఫీ చేశాం**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**ఢిల్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున రెండు వాగ్దానాల ప్రకటన**

**వాటికి తాను**

**గ్యారంటీ అని వెల్లడి**

న్యూఢిల్లీ: ఢిల్లీ పర్యటనలో కేంద్ర మంత్రులు భూపేందర్ యాదవ్, కుమారస్వామితో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రీజనల్ రింగ్ రోడ్, పర్యాటక శాఖకు సంబంధించి కొన్ని అటవీ భూముల నుంచి అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను..వారితో చర్చించారు. ఇప్పటికే పంపించిన ప్రతిపాదనలను వెంటనే క్లియర్ చేయాలని భూపేందర్ యాదవ్‌ను సీఎం రేవంత్, మంత్రి కొండా సురేఖ కోరారు. దీనికి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకి అవకాశాలు, భారీ పరిశ్రమలకు సంబంధించి ప్రోత్సాహకాల కోసం కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామిని కోరినట్టు తెలుస్తోంది.కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తో భేటీ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు. ఇకపోతే పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం విదేశాల్లో పర్యటించనుంది. ముందుగా సింగపూర్‌కి వెళ్తారు. మూడు రోజుల పాటు అక్కడ పర్యటిస్తారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సింగపూర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సందర్శిస్తారు. నైపుణ్య అభివృద్ధికి సంబంధించిన కోర్సులు, విధానాలపై అధ్యయనం చేస్తారు. తెలంగాణలో నూతనంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కోసం సింగపూర్ ఐటీఈతో ఒప్పందం చేసుకోనున్నారు. అలాగే సింగపూర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌ను పరిశీలిస్తారు. మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్ట్‌కి ఆ .. రివర్ ఫ్రంట్ అభివృద్ధి మోడల్‌ను అనుసరించేందుకు ప్రణాళికలు రూపొందించనున్నారు.




## సైఫ్ అలీఖాన్‌పై దాడి.. ఆటోలో తరలింపు

అన్నీ అనుమానాస్పద అంశాలుగా ప్రచారం

భద్రత కలిగిన సైఫ్ ఇంట్లోకి దుండగుడు ఎలా చొరబడ్డాడు

ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్నలు ఇవే




## కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు

ఇస్రో మూడో లాంచ్‌ప్యాడ్ ఏర్పాటుకు ఆమోదం

సుమారు 3985 కోట్ల ఖర్చుతో నిర్మాణం

కేంద్రప్రభుత్వం ఉద్యోగులకు శుభవార్త

8వ వేతన సంఘం ఏర్పాటుకు కేబినేట్ నిర్ణయం

వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్




## హైదరాబాద్‌లో బీదర్ దొంగల కాల్పులు

# ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్

**12మంది మావోలు హతమైనట్లు ప్రకటన**

రాయపూర్: ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని దక్షిణ బస్తర్ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించినట్లు పోలీసులు తెలిపారు. అంతకుముందు రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో జరిగిన ఐఈడీ పేలుడులో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. నక్సల్స్ ప్రతిచోటా ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప÷–లోజివ్ డివైజ్‌లను (ఐఈడీ) అమర్చారని, బీజాపూర్ నక్సల్స్ దాడి పిరికిపంద చర్య అని ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ అన్నారు.

ఇటీవల చాలా మంది ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు లొంగిపోయారు. అలా లొంగిపోయిన వారికి ప్రభుత్వం ఉపాధి కల్పిస్తోంది. గతేడాది భారీగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. ఈ ఘటనల్లో అనేక మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఇక కొత్త సంవత్సరంలో ఇది భారీ ఎన్‌కౌంటర్‌గా చెప్పొచ్చు.






## ఎమ్మెల్యేలపై అనర్హత పిటీషన్

సుప్రీంను ఆశ్రయించిన బిఆర్ఎస్




## మరోమారు రైతుజాతాకు సిద్ధమవుతున్న రైతులు

21 నుంచి పునఃప్రారంభిస్తున్న సంఘాల నేతలు ప్రకటన

## ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్న ప్రయాగ్‌రాజ్




## డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో




డాకింగ్ స్టంట్‌లో సక్సెస్‌తో నాలుగో స్థానంలో ఇండియా

2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా ప్లాన్

వేగుచుక్క

# కేంద్రకేబినేట్ కీలక నిర్ణయాలు



**న్యూఢిల్లీ:** పరిశోధన రంగంలో దూసుకుపోతున్న ఇస్రోకు కేంద్రం అండగా నిలిచింది. ఆర్థికంగా మరిన్ని పరిశోధనలు చేసేందుకు నిధులు కేటాయించింది. భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలో మూడవ లాంచ్‌ప్యాడ్‌ను నిర్మించేందుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. మూడవ లాంచ్‌ప్యాడ్ ద్వారా నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్జీఎల్వీ)ను ప్రయోగించనున్నారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భారీ శాటిలైట్లను కక్ష్యలోకి మోసుకెళ్లగలవని ఐటీశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ఢిల్లీలో ఆయన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. నాలుగేళ్లలో లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సుమారు 3985 కోట్ల ఖర్చుతో ఆ కేంద్రాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. రోదసి ప్రయోగాలకు చెందిన మౌలిక సదుపాయాల కల్పనలో ఇదొక ముఖ్యమైన మైలురాయిగా మారనున్నట్లు ఆయన చెప్పారు. మొదటి, రెండవ లాంచ్‌ప్యాడ్లతో పోలిస్తే .. మూడవ లాంచ్‌ప్యాడ్ అధిక సామర్థ్యంతో ఉండనున్నట్లు చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు కేంద్రం శుభవార్త చెప్పింది. 8వ వేతన సంఘం ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని గురువారం కేంద్ర కేబినెట్ సమావేశమైంది. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్నది. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం జనవరి 2016లో అమలులోకి తీసుకువచ్చిన 7వ వేతన సంఘం సిఫార్సులు ఈ ఏడాది డిసెంబర్ 31తో ముగియనున్నాయి. ఎనిమిదో వేతన సంఘం వచ్చే ఏడాది జనవరి ఒకటి నుంచి అమలులోకి రానున్నాయి. వేతన సంఘం సిఫారసుల మేరకు ఉద్యోగులకు వేతనాలు పెరగనున్నాయి. వేతనం సంఘం ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిన నేపథ్యంలో త్వరలోనే కమిషన్ ఛైర్మన్‌తో పాటు ఇద్దరు సభ్యులను నియమించనున్నది. ఉద్యోగులు, పెన్షనర్లు, ట్రేడ్ యూనియన్లు కేంద్ర ప్రభుత్వం 8వ వేతన సంఘం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వచ్చే నెలలో కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర కేబినెట్ సమావేశమైన పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

## సైఫ్ అలీఖాన్‌పై దాడి..ఆటోలో తరలింపు

**ముంబై:** సైఫ్ అలీఖాన్‌పై దాడి, ఆస్పత్రిలో చేరిక తదితర అంశాలన్నీ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అన్నీ అనుమానాస్పదంగానే ఉన్నాయి. బాలీవుడ్ స్టార్ నటుడే కాదు. రాజకుటుంబానికి చెందిన వాడు. వేలకోట్లకు అధిపతి. ప్రపంచ నలుమూలలా విలాసవంతమైన ఇళ్లు, లెక్కలేనన్ని లగ్జరీ కార్లు ఆయన సొంతం. కానీ, గురువారం అర్ధరాత్రి దుండగుడి దాడిలో గాయపడిన సైఫ్‌ను ఆస్పత్రికి వెళ్లేందుకు ఒక్క కారు కూడా సిద్ధంగా లేదు. దీంతో గాయాలతో రక్తమోడుతున్న తండ్రిని కుమారుడు ఇబ్రహీం ఆటోలో తీసుకెళ్లడని తెలియడంతో అందరూ ఆశ్చర్యపోతున్నారు. ఇంటి నిండా స్టార్లున్నా అత్యవసర సమయంలో ఒక్క కారు అందుబాటులో లేకపోవడం అందరినీ విస్మయపరుస్తోంది. ప్రస్తుతం లీలావతి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు సైఫ్ అలీఖాన్. ఎలాంటి ప్రాణాపాయం లేదని ఇప్పటికే వైద్యులు హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. గుర్తుతెలియని తెలియని వ్యక్తి ఇంట్లోకి చొరబడి బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసినట్టుగా ప్రచారం సాగుతోంది. అయితే విఐపిలు ఉండే, సెక్యూరిటీ ఉండే ఇంట్లోకి దుండగుడు ఎలా దూరాడన్నది కూడా అనుమానాలకు కనిపిస్తోంది. ఇదే సమయంలో తీవ్ర రక్తస్రావంతో కొట్టుమిట్టాడుతున్న సైఫ్‌ను ఆస్పత్రికి తరలించేందుకు సమయానికి కారు సిద్ధం కాలేదంట. బాంద్రా నుంచి కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న లీలావతి ఆస్పత్రికి చేర్చడం కుటుంబ సభ్యులకే సవాలుగా మారింది. దీంతో, సమయం వృథా చేస్తే ప్రమాదమని గ్రహించిన పెద్ద కుమారుడు ఇబ్రహీం ఆటోలో లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లాడు. దాడి తర్వాత గాయపడిన సైఫ్‌ను ఆటోలో తీసుకెళ్లారు అనేందుకు సాక్ష్యంగా ఓ వీడియో చక్కర్లు కొడుతోంది. అందులో ఆటో పక్కన నిలబడి సైఫ్ భార్య, నటి కరీనా కపూర్ ఇంట్లో సిబ్బందితో మాట్లాడుతున్నట్లుగా కనిపించడంతో అందరూ ఇది నిజమని నమ్ముతున్నారు. సైఫ్ అలీఖాన్‌పై ఇంట్లోనే అనూహ్య దాడి జరగడంతో సినీ, రాజకీయ ప్రముఖులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముంబైలో సెలబ్రిటీలు నివసించే విలాసవంతమైన ప్రాంతంగా పేరుగాంచిన బాంద్రాలోనే రక్షణ లేకపోతే ఇంకెక్కడ ఉంటుందని కొందరు ప్రశ్నిస్తున్నారు. గతేడాది ఎన్సీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బాబా సిద్దిఖీని బాంద్రాలోనే కొందరు దారుణంగా కాల్చి చంపారు. బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ ఇంటి ముందు కాల్పుల ఘటన తర్వాత బుల్లెట్ ప్రూఫ్ హౌస్‌లోనే ఉంటున్నారు. సెలబ్రిటీలు, రాజకీయ నేతలపై వరస దాడులు జరగడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

## హైదరాబాద్‌లో బీదర్ దొంగల కాల్పులు

**హైదరాబాద్:** హైదరాబాద్ నడిబొడ్డు అఫ్జల్ గంజ్‌లో కాల్పులు కలకలం రేపాయి. బీదర్ పోలీసులపై ఏటీఎం దొంగల ముఠా కాల్పులు జరిపింది. పోలీసులపై మూడు రౌండ్లు ÷రిరగ్ చేసిన దుండగులు అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రావెల్స్ ఆఫీసులోకి పారిపోయారు. సమాచారం అందుకున్న లోకల్ పోలీసులు రంగంలోకి దిగి నిందితులను పట్టుకునేందుకు వేట కొనసాగిస్తున్నారు. గురువారం ఉదయం కర్ణాటకలోని బీదర్‌లో ఓ ఏటీఎం క్యాష్ వ్యాన్‌పై దొంగల ముఠా కాల్పులు జరిపారు. ఈ కాలుల్లో ఇద్దరు సెక్యూరిటీ సిబ్బంది అక్కడికక్కడే మృతి చెందారు. డబ్బులతో పరారైన దొంగల ముఠా హైదరాబాద్?కు వచ్చారు. సమాచారం అందుకున్న బీదర్ పోలీసులు నిందితులను పట్టుకునేందుకు హైదరాబాద్?కు వచ్చారు. అఫ్జల్ గంజ్?లో తలదాచుకున్న దొంగలు బీదర్ పోలీసులను చూసి వారిపై కాల్పులు జరిపారు.

ఈ కాల్పుల్లో ఓ బస్ క్లీనర్ గాయపడ్డట్లు సమాచారం. పోలీసుల నుండి తప్పించుకునేందుకు మూడు రౌండ్ల కాల్పులు జరిపిన దొంగల ముఠా.. పక్కనే ఉన్నా ఓ ట్రావెల్స్ ఆఫీసులోకి పారిపోయారు. కాల్పుల ఘటనతో అప్రమత్తమైన సిటీ పోలీసులు.. నిందితులను పట్టుకునేందుకు రంగంలోకి దిగారు.

## మరోమారు రైతుజాతాకు సిద్ధమవుతున్న రైతులు

**21 నుంచి పునఃప్రారంభిస్తున్న సంఘాల నేతలు ప్రకటన**

చండీగఢ్: ఈ నెల 21 నుండి రైతు జాతాను పున:ప్రారంభించనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి. పంజాబ్ హర్యానాల మధ్య శంభుసరిహద్దు నుండి 101 మంది రైతుల బృందం ఢిల్లీమార్చ్ చేపట్టనుందని కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) నేత సర్వాన్‌సింగ్ పంధేర్ గురువారం ప్రకటించారు. 21 నుండి 101 మంది రైతులతో జాతాను పున:ప్రారంభించాలని సంయుక్త కిసాన్ మోర్చా, కెఎంఎంలు నిర్ణయించినట్లు తెలిపారు. గత 11 నెలలుగా శంభు, ఖన్నౌరిల్లో దీక్ష చేపడుతున్నప్పటికీ .. రైతుల డిమాండ్లను కేంద్రం ఆమోదించడం లేదని సర్వాన్‌సింగ్ మండిపడ్డారు. రైతులతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు సిద్ధంగా లేదని, ఆందోళనను మరింత తీవ్రతరం చేయాలన్నది రెండు సంఘాల నిర్ణయమని అన్నారు. గత 50 రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన రైతు నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్‌కి సంఘీభావంగా 111 మంది రైతుల బృందం కన్నౌరీ సరిహద్దులో ఆమరణ దీక్ష చేపట్టిన మరుసటి రోజు ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. డిసెంబర్ 6, డిసెంబర్ 8 మరియు డిసెంబర్ 14 తేదీలలో 101 మంది రైతులతో కూడిన జాతా శంభు సరిహద్దు నుండి ఢిల్లీ వెళ్లేందుకు యత్నించిన సంగతి తెలిసిందే. ఈ మూడు ప్రయత్నాల్లో రైతులపై భద్రతా బలగాలు, హర్యానా పోలీసులు టియర్‌గ్యాస్, షెల్స్‌ను ప్రయోగించాయి. దీంతో దాదాపు 50 మంది రైతులకు గాయాలయ్యాయి. డిసెంబర్ 14న ఈ జాతాలో పాల్గొనని ఓ రైతు విషం తాగాడు.

## ఎపి బనకచర్లపై తెలంగాణ అభ్యంతరాలు

విజయవాడ: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోయే బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వంతీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీతోపాటు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాయాలని నిర్ణయించింది. విభజన చట్టం ప్రకారం ఏదైనా నదిపై ప్రాజెక్టు నిర్మించాలంటే పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని, అయితే అది ఇవ్వకుండానే ప్రాజెక్టు ప్రకటన చేశారని తెలంగాణ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. బనకచర్ల ప్రాజెక్టు తెలంగాణ, ఏపీ ప్రభుత్వాల మధ్య తాజా వివాదానికి కారణమయ్యేలా ఉంది. దీనిపై పోరాటం చేయాలని రేవంత్ రెడ్డి సర్కారు నిర్ణయించింది. నదుల అనసంధానం చేస్తామని ఇప్పటికే ప్రటించిన చంద్రబాబు ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్టును ప్రకటించారు. తమను సంప్రదించకుండా ఇలా ప్రాజెక్టు ప్రకటించడంపై అప్పట్లోనే అభ్యంతరం వ్యక్తం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం దీనిపై కేంద్ర స్థాయిలో పోరాటానికి సిద్ధమైంది. ఏపీ చేపట్టే నదుల అనుసంధాన ప్రాజెక్ట్ బనకచర్లపై అభ్యంతరం చెబుతూ కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డుకు ఘాటైన లేఖ రాయాలని అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రాజెక్టును తెలంగాణ ఎందుకు అభ్యంతరం చెబుతోంది... అనే వివరాలు తెలియజేస్తూ లేఖలు రాయాలని స్పష్టం చేశారు. రెండు రాష్ట్రాల్లో( ఏ రాష్ట్రమైనా, ఏ నదిపైనైనా ప్రాజెక్టు చేపడితే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీ సహా పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలని ఏపీ పునర్విభజన చట్టం స్పష్టం చేస్తోందని అంటోంది తెలంగాణ. ఇదే విషయాన్ని లేఖలో రాయాలని నిర్ణయించారు. బుధవారం నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించిన రేవంత్ రెడ్డి బనకచర్లపై అభ్యంతరం తెలియజేస్తూ లేఖ రాయాలని అధికారులు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు. కృష్ణా నదీ జలాల విషయంలో కూడా రాజీ పడే ప్రసక్తి వద్దని సూచించారు. ట్రైబ్యునల్స్‌లో గట్టి వాదనలు వినిపించాలని స్పష్టంచేశారు. ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ-1956 సెక్షన్ 3 ప్రకారం జలాలు కేటాయించేలా వాదించాలన్నారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ముప్పు అంశంపై కూడా హైదరాబాద్ ఐఐటీతో చేయిస్తున్న స్టడీ వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో మిగిలిన పెండింగ్ ప్రాజెక్టులు, వాటి అనుమతుల విషయంలో పక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్

**సుప్రీంను ఆశ్రయించిన బిఆర్ఎస్**

న్యూఢిల్లీ: బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత విషయంలో సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ పార్టీ రెండు పిటిషన్లు దాఖలు చేసింది. 10 మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసిన 9 నెలలు అవుతున్నా.. స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని బీఆర్ఎస్ పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, డాక్టర్ సంజయ్, అరికెపూడి గాంధీ, ప్రకాశ్ గౌడ్, మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిపై రిట్ పిటిషన్ దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఇచ్చి 6 నెలలైనా ఇప్పటికీ స్పీకర్ చర్యలకు ఉపక్రమించలేదని కోర్టుకు బీఆర్ఎస్ తెలిపింది. కనీసం నోటీసు కూడా ఇవ్వలేదని పిటిషన్‌లో బీఆర్ఎస్ పేర్కొంది. గతంలో కేశం మేఘా చంద్ర కేసులో ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోర్టును బీఆర్ఎస్ కోరింది. పార్టీల ఫిర్యాదులపై స్పీకర్ మూడు నెలల్లో నిర్ణయం చెప్పాలని కేశం మేఘా చంద్ర కేసులో తీర్పు వచ్చిందని గుర్తు చేసింది. మేఘా చంద్ర కేసు తీర్పుకు అనుగుణంగా స్పీకర్ నిర్ణయం తీసుకోవట్లేదని బీఆర్ఎస్ తెలిపింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలివ్వాలని బీఆర్ఎస్ విజ్ఞప్తి చేసింది.కారు గుర్తుపై గెలిచి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ భారాస సుప్రీంకోర్టును ఆశ్రయించింది. పది మంది ఎమ్మెల్యేలపై ఫిర్యాదు చేసి 9 నెలలవుతున్నా స్పీకర్ నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, దానం నాగేందర్‌కు వ్యతిరేకంగా ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసింది. నాలుగు వారాల్లో స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టుకు విజ్ఞప్తి చేసింది. ఇదిలావుంటే బిఆర్ఎస్ నేత హరీష్ రావు హుటాహుటిన ఢిల్లీకి వెళ్లారు. ఈ పిటిషన్ దాఖలు చేయడమే గాకుండా కెటిఆర్ విసయంలో లీగల్‌గా చర్చించేందుకే అని తెలుస్తోంది.

## పాతపాటే పాడిన మాజీమంత్రి కెటిఆర్

**హైదరాబాద్:** ఈడీ విచారణకు ముందు ఫార్ములా కేసుపై మాజీ మంత్రి కెటిఆర్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టార్గెట్‌గా సంచలన కామెంట్స్ చేశారు.ఫార్ములా-ఈని తెలంగాణకు తీసుకువచ్చి ప్రపంచ పటంలో హైదరాబాద్ నగరాన్ని నిలపడం మంత్రిగా తాను తీసుకున్న గొప్ప నిర్ణయాల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. ఈ రేసు సందర్భంగా అంతర్జాతీయ రేసర్లు, ఈ- మొబిలిటీ రంగానికి చెందిన ప్రముఖులు హైదరాబాద్ నగరాన్ని ప్రశంసలతో ముంచెత్తడం జరిగిందని గుర్తుచేశారు. ఎన్ని రకాల చిల్లర కేసులు, బురదజల్లే కార్యక్రమాలు, రాజకీయ వేధింపులకు పాల్పడినా ఈ రేసు ద్వారా సాధించిన విజయాలను తగ్గించలేవని తెలిపారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురువారం ఈడీ విచారణకు హాజరయ్యారు. ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్‌ను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. ఉదయం 10:30 గంటలకు ఈడీ ముందు విచారణకు హాజరుకానున్న సందర్భంగా కేటీఆర్ ఎక్స్ వేదికగా ఈ కామెంట్స్ చేశారు. మంత్రిగా ఉన్నా లేకున్నా బ్రాండ్ హైదరాబాద్‌ను పెంపొందించడమే ఎల్లవేళలా ముఖ్యమైన అంశంగా తాను భావిస్తానని వెల్లడించారు. ఫార్ములా - ఈ రేసు హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ క్రీడా పటంలో నిలిపిందని చెప్పుకొచ్చారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించేందుకు విజన్, నిబద్ధత, హైదరాబాద్ నగరం అంటే అమితమైన ప్రేమ ఉండాలని.. అందుకే ఒక విషయాన్ని స్పష్టం చేస్తున్నానన్నారు. ÷ూష్ట్ర ప్రభుత్వం పంపిన 46 కోట్ల రూపాయల డబ్బులు ఫార్ములా-ఈ సంస్థకు అత్యంత కేవలం బ్యాంక్ లావాదేవీగా స్పష్టమైన రికార్డు ఉందన్నారు. ఒక్క రూపాయి కూడా వృథా కాలేదని, ప్రతీనయా పైసాకు లెక్క ఉందని స్పష్టం చేశారు. మరి అలాంటప్పుడు ఇందులో అవినీతి, మనీలాండరింగ్ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న అసంబద్ధమైన రేసు రద్దు నిర్ణయం వల్లనే రాష్ట్ర ఖజానాకు నష్టం వాటిల్లిందని అన్నారు. ఎలాంటి తప్పు లేకున్నా కేవలం
రాజకీయ వేధింపుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు, కేసులు, విచారణల పేరుతో ఈ అంశాన్ని లాగుతోందని మండిపడ్డారు. కచ్చితంగా ఈ అంశంలో నిజమే గెలుస్తుందని... ఇదే అంశాన్ని రాష్ట్ర ప్రజలు, కోర్టులు కూడా త్వరలో తెలుసుకుంటాయన్నారు. అప్పటిదాకా న్యాయం కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేస్తూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఇదిలావుంటే ఫార్ములా ఈ కార్ రేస్ వ్యవహారానికి సంబంధించి కేటీఆర్ గురువారం ఉదయం ఈడీ విచారణకు హాజరయ్యారు. గచ్చిబౌలిలోని ఆయన నివాసం నుంచి బయలుదేరి నేరుగా ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ నేపథ్యంలోనే బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయం ముందు భారీ బందోబస్తు చేపట్టారు. దాదాపు 200 మంది పోలీసులు అక్కడ మోహరించారు. అటు, ఈడీ కార్యాలయం వద్ద అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో వారి మధ్య వాగ్వాదం జరిగి తోపులాట చోటు చేసుకుంది. దీంతో అక్కడి పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫార్ములా ఈ రేస్‌లో వ్యవహారానికి సంబంధించి ఏసీబీ దర్యాప్తు చేస్తుండగా.. ఇందులో ఆర్బీఐ అనుమతి లేకుండా విదేశీ సంస్థకు నిదుల చెల్లింపుపై ఈడీ మరో కేసు నమోదు చేసింది. ఇదే కేసులో ఇప్పటికే అప్పటి పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిలను ఈడీ విచారించింది. కాగా.. ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించగా.. ఈ నిర్ణయాన్ని ఆయన సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. అయితే, ఈ పిటిషన్‌ను సైతం సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. 'డిస్మిస్డ్ యూజ్ విత్‌డ్రాన్'గా ప్రకటిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. హెచ్ఎండీఏ ఖాతా నుంచి విదేశీ సంస్థకు నిధుల బదిలీపై ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. విదేశీ సంస్థకు రూ.45.7 కోట్ల బదిలీ వ్యవహారంపై కేటీఆర్‌ను ప్రశ్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈడీ అధికారులు విచారిస్తున్నారు.

## డాకింగ్ ప్రక్రియ విజయవంతం : ఇస్రో

**హైదరాబాద్:** ఇస్రో ప్రయోగించిన రెండు ఉపగ్రహాలు గురువారం అంతరిక్షంలో అనుసంధానం అయ్యాయి. స్పేడెక్స్ డాకింగ్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఇవాళ ఇస్రో ప్రకటించింది. ఇది చరిత్రాత్మక సందర్భమని ఇస్రో తన ట్వీట్‌లో వెల్లడించింది. సుమారు 15 మీటర్ల దూరం నుంచి 3 మీటర్ల దూరం వరకు రెండు శాటిలైట్లను తీసుకువచ్చేందుకు ఇస్రో పలు ప్రయత్నాలు చేపట్టింది. రెండు సార్లు డాకింగ్ ప్రాసెస్‌ను వాయిదా కూడా వేసింది. కానీ గురువారం ఆ ప్రక్రియను విజయవంతంగా ముగించింది. డాకింగ్ స్టంట్‌లో సక్సెస్ కావడంతో.. ఆ ప్రక్రియను చేపట్టిన నాలుగవ దేశంగా ఇండియా నిలిచింది. భారత ప్రధాని మోదీ.. ఇస్రో టీమ్‌కు కంగ్రాట్స్ కూడా తెలిపారు. డిసెంబర్ 30వ తేదీన 220 కేజీల బరువున్న రెండు శాటిలైట్లను నింగిలోకి పంపింది ఇస్రో. 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న కక్ష్యలోకి ఆ ఉపగ్రహాలు వెళ్లాయి. ఆ తర్వాత ఆ రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేసేందుకు ఇస్రో ప్రయత్నాలు చేపట్టింది. తొలుత జనవరి 7, ఆ తర్వాత జనవరి 9వ తేదీల్లో డాకింగ్ ప్రాసెస్‌కు ప్రయత్నించింది. కానీ రెండు ప్రయత్నాలను వాయిదా వేయాల్సి వచ్చింది. ఇంతకీ డాకింగ్ ఎలా చేస్తారో తెలుసుకుందాం. వేగంగా వెళ్తున్న రెండు స్పేస్‌క్రాఫ్ట్‌లను.. ఒకే కక్ష్యలో దగ్గరకు తీసుకువస్తారు. మాన్యువల్‌గా లేదా ఆటోమెటిక్‌గా ఆ ప్రక్రియను చేపడుతారు. ఆ తర్వాత రెండు ఉపగ్రహాలు లేదా స్పేస్‌క్రాఫ్ట్‌లు.. అంతరిక్షంలో ఒక్కటవుతాయి. ఆ అనుసంధాన ప్రక్రియను డాకింగ్ అని పిలుస్తారు. ఒకవేళ భారీ పేలోడ్లను నింగిలోకి ఒకేసారి మోసుకెళ్లలేని పక్షంలో.. వేర్వేరు పేలోడ్లతో వెళ్లిన ఉపగ్రహాలను, స్పేస్‌క్రాఫ్ట్‌లను నింగిలో డాకింగ్ చేస్తారు. 2035లోగా స్పేస్ స్టేషన్ నిర్మించాలని ఇండియా భావిస్తున్నది. 2040లోగా మనుషుల్ని చంద్రుడిపై పంపే యోచనలో కూడా ఉన్నది. అయితే ఆ
లక్ష్యాలు నిజం కావాలంటే, వాటికి అనువైన వాస్తవ పరిస్థితుల్ని ఎదుర్కొనేందుకు ఇస్రో ప్రయోగాలు చేపడుతున్నది. కీలకమైన టెక్నాలజీపై దృష్టి పెట్టింది. హెవీ రాకెట్ల ద్వారా మోసుకెళ్లే పేలోడ్లను .. అనుసంధానం చేయాలంటే డాకింగ్ ప్రక్రియ కీలకమైంది.

## ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్న ప్రయాగ్‌రాజ్



ప్రయాగ్‌రాజ్: భారీగా తరలివస్తున్న భక్తులతో త్రివేణి సంగమంలో ఆధ్యాత్మిక శోభ కొనసాగుతోంది. భక్తుల భజనలు, హర్ హర్ మహాదేవ్ నామస్మరణతో ప్రయాగ్‌రాజ్ మార్మోగుతోంది. మహాకుంభమేళాను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యూపీ ప్రభుత్వం.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భారీ ఏర్పాట్లు చేసింది. ఈ సారి మహా కుంభమేళాకు 40కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తోంది.ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా మూడో రోజుకు చేరుకుంది. ఈ మహాకుంభమేళాకు తెల్లవారుజామునుంచే భక్తులు పోటెత్తుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ భక్త జనసంద్రాన్ని తలపిస్తోంది. మహాకుంభమేళాకు నాలుగోరోజు కూడా భక్తులు లక్షలాదిగా తరలివస్తున్నారు. త్రివేణి సంగమంలో భక్తుల పుణ్యస్నానాలు కొనసాగుతున్నాయి. నదీమతల్లికి హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద మతపరమైన ఆధ్యాత్మిక పండుగ మహా కుంభ్ ఈసారి సంగం నగరం ప్రయాగ్‌రాజ్‌లో ఘనంగా నిర్వహిస్తున్నారు. లక్షలాది సంవత్సరాల క్రితం కుంభం నుండి జారిన అమృతాన్ని వెతుక్కుంటూ గంగా-యమునా, అదృశ్య సరస్వతి ఒడ్డుకు భక్తులు గుంపులు గుంపులుగా పెద్ద ఎత్తున తరలి వస్తారు. మకర సంక్రాంతి రోజున అంటే మంగళవారం నాడు 3.5 కోట్ల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సంఖ్య నిజంగా ఆశ్చర్యం కలిగిస్తుంది. ఎందుకంటే ప్రపంచంలోని 234 దేశాల్లో కేవలం 45 దేశాల్లో మాత్రమే 3.4 కోట్లకు పైగా జనాభా ఉంది. అంటే 189 దేశాల జనాభా
కంటే పెద్ద జనసమూహం ఒకేసారి సామూహిక స్నానానికి సంగం నగరికి చేరుకుంది. ఇది దేవుని పట్ల ప్రజలకు ఉన్న నిజమైన విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మకర సంక్రాంతి రోజున, భక్తులు గంగలో స్నానమాచరించిన వెంటనే, కుంభం నుండి అమృతం చిందినట్లు త్రివేణి సంగమం చుక్కలు చిమ్మడం ప్రారంభించాయి. వివిధ అఘోరాలకు చెందిన సాధువులు మంగళవారం మహాకుంభంలో మొదటి 'అమృత స్నాన్' తీసుకున్నారు. ఈ సందర్భంగా త్రివేణి సంగమం వద్ద జనం భారీగా తరలివచ్చారు. మహా కుంభ్‌లోని చాలా అఘోరాలకు బూడిద ధరించిన నాగ సాధువులు నాయకత్వం వహించారు. వారు తమ క్రమశిక్షణ, సాంప్రదాయ ఆయుధాలపై పట్టుతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. నైపుణ్యంతో ఈటెలు, కత్తులు పట్టుకోవడం నుండి ఉద్వేగభరితంగా డ్రమ్ములు వాయించడం వరకు, వారి ప్రదర్శనలు పురాతన సంప్రదాయాల ఉత్సాహభరితమైన వేడుక అని అధికారిక ప్రకటన తెలిపింది. మహాకుంభ్‌లో పురుష నాగ సాధువులే కాకుండా, పెద్ద సంఖ్యలో మహిళా నాగ సన్యాసులు కూడా అమృత స్నానం అచరించారు. మహా కుంభం మొదటి ప్రధాన స్నానం సోమవారం 'పౌష్ పూర్ణిమ' సందర్భంగా జరిగింది. అయితే అఘోరాలు, హిందూ మతాల సభ్యులు మకర సంక్రాంతి రోజున వారి మొదటి స్నానం చేశారు.శ్రీ పంచాయతీ అఘోరా మహానిర్వాణి, శ్రీ శంభు పంచాయతీ అటల్ అఘోరా మొదట 'అమృత స్నాన్' తీసుకున్నారు. మహాకుంభ్‌లో వేలాది మంది అఘోరాలు పాల్గొంటున్నారు. అమృత స్నాన్ సందర్భంగా హెలికాప్టర్ నుంచి భక్తులపై గులాబీ రేకుల వర్షం కురిపించారు. ప్రయాగ్‌రాజ్‌లో ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి పూర్ణ కుంభం నిర్వహిస్తారు. అయితే 12 పూర్ణ కుంభాల తర్వాత 144 సంవత్సరాలకు ఒకసారి మహాకుంభం జరుగుతుందని మహానిర్వాణి అఖారాకు చెందిన మహామండలేశ్వర చేతన్‌గిరి మహారాజ్ అన్నారు. ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం భక్తులకు అరుదైన వరం. 68 మంది మహామండలేశ్వరులు, మహానిర్వాణి అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు అమృత స్నానంలో పాల్గొన్నారు.35 మంది మహామండలేశ్వరులు, నిరంజని అఘోరాకు చెందిన వేలాది మంది నాగ సాధువులు అమృత స్నాన్‌లో పాల్గొన్నారు. ఇది కాకుండా, జునా అఘోరా, ఆవాహన్ అఘోరా, పంచాగ్ని అఘోరాకు చెందిన వేలాది మంది సాధువులు కూడా అమృత్‌లో స్నానం చేశారు. ఆచార్య మహామండలేశ్వర్ స్వామి అవధేశానంద గిరి నేతృత్వంలోని కిన్నార్ అఘోరా సభ్యులు కూడా జునా అఘోరాతో పాటు పవిత్ర స్నానమాచరించారు. పెద్ద రథంలో ఘాట్ వద్దకు చేరుకున్న నాగ సాధువుల బృందం అనుసరించింది.నాగ సాధువులు ఈటెలు, త్రిశూలాలను ధరించి, వారి శరీరాలపై బూడిద పూసుకుని, కొన్ని గుర్రాలతో ఊరేగింపుగా రాజ స్నానానికి బయలుదేరారు. జుట్టులో పువ్వులు, మెడలో దండ, చేతిలో త్రిశూలంతో మహాకుంభానికి ఆధ్యాత్మిక వైభవాన్ని జోడించింది.

## అంతరిక్షంలో ఉపగ్రహాల అనుసంధానం

**బెంగళూరు:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో నూతన ఏడాది ప్రారంభంలోనే మరో సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇటీవల నింగిలోకి పంపించిన రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసింది. ఈమేరకు స్పేడెక్స్ డాకింగ్ పక్రియ విజయవంతంగా పూర్తయినట్లు ఇస్రో గురువారం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించింది. గత డిసెంబరు 30న తిరుపతి జిల్లాలోని సతీశ్ ధవన్ స్పేస్‌సెంటర్ షార్‌లో నుంచి పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్-సీ60 పీఎస్ఎల్‌వీ÷-లో జంట ఉపగ్రహాలను ఇస్రో నింగిలోకి పంపింది. ప్రయోగ వేదిక నుంచి
పీఎస్ఎల్‌వీ బయలుదేరిన 15.09 నిమిషాలకు స్పేడెక్స్-1బి, 15.12 నిమిషాలకు స్పేడెక్స్-1ఎ రాకెట్ నుంచి విడిపోయాయి. ఆ తర్వాత వీటి డాకింగ్ కోసం మూడుసార్లు ప్రయత్నించగా.. పలు కారణాల వల్ల ఇది వాయిదా పడుతూ వచ్చింది. చివరకు గురువారం వీటి అనుసంధాన పక్రియను చేపట్టారు. ఈక్రమంలోనే రెండు ఉపగ్రహాల మధ్య దూరాన్ని 15 మీటర్ల నుంచి 3 మీటర్లకు తీసుకొచ్చారు. అక్కడ ఉపగ్రహాలను హోల్డ్ చేసి డాకింగ్ ను మొదలుపెట్టారు. ఇది విజయవంతమైనట్లు ఇస్రో తమ పోస్ట్‌లో రాసుకొచ్చింది. దీనికోసం శ్రమించిన సాంకేతిక బృందానికి, యావత్ భారతీయులకు అభినందనలు తెలిపింది. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయి. తాజా ప్రయోగంతో ఈతరహా సాంకేతికతలో భారత్ కూడా వాటి సరసన చేరింది. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ హర్షం వ్యక్తం చేశారు. 'అంతరిక్షంలో రెండు ఉపగ్రహాలను విజయవంతంగా అనుసంధానం చేసిన ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక బృందానికి అభినందనలు. రాబోయే సంవత్సరాల్లో మన దేశ ప్రతిష్ఠాత్మక అంతరిక్ష ప్రయోగాలను ఇది కీలక మెట్టుగా నిలిచింది' అని ప్రధాని రాసుకొచ్చారు.

వేగుచుక్క

# క్షేత్రస్థాయిలో సమగ్ర వివరాలను సేకరించాలి.

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమమంతు.**

**సిరికొండ, ధర్పల్లి మండలాల్లో ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ తనిఖీ.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, జనవరి 16 :**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సమగ్ర వివరాలను సేకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులకు, సర్వే బృందాలకు సూచించారు. సేకరించిన వివరాలను వెంటదివెంట తప్పులు లేకుండా క్రమపద్ధతిలో రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని, తద్వారా డేటా ఎంట్రీ సమయంలో పొరపాట్లకు అవకాశం ఉండదని అన్నారు. సిరికొండ, ధర్పల్లి మండలాల్లోని ఆయా గ్రామాలలో కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటిస్తూ, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను నిర్వహిస్తున్న తీరును తనిఖీ చేశారు. పెద్దవాల్గోట్, సిరికొండ, మైలారం, దుబ్బాక, ధనంబండతండా తదితర గ్రామాలలో రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. అర్హులైన లబ్ధిదారులను ఏ ప్రాతిపదికన గుర్తిస్తున్నారు, ఏయే అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నారు, సేకరించిన అంశాలను రిజిస్టర్లలో క్రమపద్ధతిలో నమోదు చేస్తున్నారా? లేదా అని తనిఖీ చేసిన కలెక్టర్, అధికారులకు కీలక సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రతీ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ వేగంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరిస్తూ సమగ్ర వివరాలను సేకరించాలని, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తులు, సామాజిక ఆర్థిక సర్వే వివరాలతో క్షేత్రస్థాయి పరిశీలన వివరాలను సరిచూసుకోవాలని అన్నారు. రైతు భరోసా పథకానికి సంబంధించి నలా కన్వర్షన్, భూసేకరణ, లే అవుట్, వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను సర్వే నెంబర్ల వారీగా పరిశీలించాలని, భూభారతి (ధరణి) పోర్టల్, గూగుల్ మ్యాప్ ల ఆధారంగా వాస్తవ వివరాలను నిర్ధారణ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిజిటల్ సంతకం ఉన్న పట్టా పాస్ బుక్కులకు సంబంధించి కూడా సదరు భూములలో పంటలు సాగు చేస్తున్నారా లేదా అన్నది క్రాప్ బుకింగ్ వివరాల ఆధారంగా పరిశీలన చేయాలన్నారు. వ్యాపార, వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్న భూములను క్షేత్రస్థాయిలో గుర్తించి పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని, వాటిని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుందని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం అర్హులైన కుటుంబాలను గుర్తించిన సమయంలో, పాత కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు లేకుండా క్షుణ్ణంగా పరిశీలన జరపాలని అన్నారు. రేషన్ కార్డులలో పేర్ల తొలగింపుతో పాటు కొత్త పేర్లను చేర్చడం వంటివి కూడా చేయాల్సి ఉన్నందున దరఖాస్తుదారుని కుటుంబంలోని సభ్యులందరి వివరాలను సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఎలాంటి గందరగోళం, తప్పిదాలకు ఆస్కారం లేకుండా క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియను వేగవంతంగా చేపడుతూ, ఈ నెల 20వ తేదీ నాటికి అన్ని గ్రామాలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్ కు వెళ్ళడానికి ముందే ఆయా గ్రామాలలో చాటింపు ద్వారా ప్రజలకు ముందస్తు సమాచారం తెలియజేయాలని అన్నారు. అర్హుల జాబితాల రూపకల్పనలో ఏవైనా సందేహాలు ఉంటే అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని ఫీల్డ్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న బృందాలకు సూచించారు. క్షేత్ర స్థాయి పరిశీలన బృందాల పనితీరును మండల స్థాయిలో తహసీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సిరికొండ మండల స్పెషల్ ఆఫీసర్ నాగూరావు, ఎంపీడీఓ మనోహర్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్ తదితరులు ఉన్నారు.

# లక్ష డప్పుల కార్యక్రమానికి తరలిరండి.



**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, జనవరి 16**

ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మంద కృష్ణ మాదిగ చేపట్టిన లక్ష డప్పుల కార్యక్రమానికి తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం జిల్లా కేంద్రంగా వేయి గొంతుకులు.. లక్ష డప్పుల రథయాత్రను ప్రారంబించారు. ఈ రథయాత్రను నేతలు మచ్చ దేవేందర్, అందే భాస్కర్, జిల్లా ఇంచార్జి ???? వెంకట స్వామి మాదిగ ప్రారంభించారు. ఈ రథయాత్ర ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని 58 మండలాలు తిరిగి మాదిగలను, సమాజాన్ని చైతన్యం చేస్తుందని వారు తెలిపారు. ఫిబ్రవరి 7న జరిగే వెయ్యి గొంతుకలు.. లక్ష డప్పులు సాంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చెయ్యాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ రథయాత్రలో జిల్లా వ్యాప్తంగా డప్పు కళాకారులు వందలాదిగా వచ్చి పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ కళా మండలి జిల్లా అధ్యక్షులు నల్ల మహేందర్ మాదిగ, డప్పు కళాకారులు మండలి అధ్యక్షుడు డప్పు సంతోష్, రాంపూర్ సాయి, భూమేష్, ఎంఎస్పీజిల్లా అధ్యక్షులు సరికేలా పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో పోటీ పరీక్షలకు 'ఫ్రీ కోచింగ్'..

తెలంగాణలో త్వరలో ఉద్యోగాల జాతర రానుందంటూ ప్రభుత్వ పెద్దలు చెప్తున్నారు. మెగా డీఎస్సీతో పాటు వివిధ శాఖల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వెలువరించనున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో.. యువతీయువకులు హైదరాబాద్‌లో ఉన్న కోచింగ్ సెంటర్లలో వేలకు వేలు డబ్బు పోసి శిక్షణ తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఉద్యోగార్థులకు ఫ్రీ కోచింగ్ అందించనున్నట్టు తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ సువర్ణావకాశాన్ని కల్పిస్తోంది.

తెలంగాణలో నిరుద్యోగ సమస్యను అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే.. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సుమారు 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్టు ప్రభుత్వం చెప్తోంది. కాగా.. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ.. అందుకు తగ్గటుగానే నోటిఫికేషన్లు జారీ చేసి.. ఎప్పటికప్పుడు ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇందులో భాగంగానే.. త్వరలో పలు నోటిఫికేషన్లు జారీ చేసేందుకు సర్కార్ సన్నద్ధవుతున్నట్టు తెలుస్తోంది. కాగా.. ప్రభుత్వం ఉద్యోగాలే లక్ష్యంగా పెట్టుకున్న యువత.. హైదరాబాద్‌కు వచ్చి వేలకు వేలు ఫీజు కట్టి.. కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటూ కష్టపడుతున్నారు. ఈ క్రమంలోనే పేద యువతకు ఫ్రీ కోచింగ్ ఇస్తున్నారు. ఎవరు.. ఎక్కడ.. ఎవరికి.. చూడండి.



తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్.. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న మైనారిటీ అభ్యర్థులకు.. 4 నెలల ఫౌండేషన్ కోర్సును ఉచితంగా అందిస్తోంది. ఈ ఉచిత కోచింగ్ ప్రోగ్రాంలో.. గ్రూప్ 1, 2, 3, 4 పరీక్షలతో పాటు రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్, బ్యాంకింగ్ సహా అన్ని విభాగాలకు సంబంధించిన పరీక్షలను కవర్ చేయనున్నారు.

ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సీ వర్గాల అభ్యర్థులు ఇందు కోసం దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని తెలంగాణ మైనారిటీ స్టడీ సర్కిల్ తెలిపింది. ఫిబ్రవరి 15లోగా జామియా నిజామియా కాంప్లెక్స్, గన్ ఫౌండ్రీ మూడో అంతస్తులో ఉన్న తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. హైదరాబాద్‌లోని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి మహమ్మద్ ఇలియాస్ అహ్మద్ కోరారు. హ్యాకింగ్ కోర్సుల్లో 50 శాతం డిస్కౌంట్

ఇదిలా ఉంటే.. నేషనల్ అకాడమీ అఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉపాధి అవకాశాలకు గల వివిధ కేంద్ర ప్రభుత్వ ఆమోదితసైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణకు రాష్ట్రవ్యాప్తంగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ డిప్లొమా అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు.

ఈ ఆన్‌లైన్ కోచింగ్ ప్రోగ్రాంలో.. సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్, పీజీ డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్ లాంటి కోర్సులను నేర్పించనున్నారు. అయితే.. కోర్సు ఫీజులో 50 శాతం డిస్కౌంట్ కూడా ఉంది. శిక్షణ అనంతరం కేంద్రప్రభుత్వ సర్టిఫికెట్స్ ప్రధానం చేస్తారు. సైబర్ సెక్యూరిటీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు దేశ, విదేశాలలో విస్తృత ఉపాధి అవకాశాలు ఉన్నాయి. సైబర్ సెక్యూరిటీ కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు ఐటీ, సాఫ్ట్ వేర్ రంగంలో ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, పెనెట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్, సెక్యూరిటీ సిస్టమ్స్ అడ్మినిస్ట్రేటర్ అలాంటి ఉద్యోగావకాశాలున్నాయి. ఈ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులకు విదేశాలలో అధిక వేతనాలతో ఉత్తమ ఉపాధి అవకాశాలున్నాయి.

# చలి నుంచి ఉపశమనం.. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

15 రోజులుగా చలి పులి వణికిస్తుండగా.. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వేడి వేడి వార్త చెప్పింది. రానున్న 3 రోజుల పాటు ఉష్ణోగ్రతలు కాస్త పెరగనున్నాయని తెలిపింది. గత 15 రోజులతో పోలిస్తే, కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదవుతాయని తెలిపింది. అటు ఆంధ్రప్రదేశ్‌లో మన్యం జిల్లాలో చలి గజ గజ వణికిస్తోంది. చలి మంటల ద్వారా ప్రజలు ఉపశమనం పొందుతున్నారు.

వణికించే చలి నుంచి కాస్త రిలీఫ్. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయి, చలి వణికిస్తుండగా.. బుధవారం రాత్రి (జనవరి 15) ఉష్ణోగ్రతలు కాస్త పెరిగాయి. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో రానున్న మరో 3 రోజుల పాటు ఉష్ణోగ్రతలు స్వల్పంగా పెరుగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. చలి నుంచి కాస్త ఉపశమనం లభించే అవకాశం దక్కనుంది. జనవరి 18 వరకు చలి తీవ్రత తక్కువగా ఉంటుందని హైదరాబాద్ అంచనా వేసింది. అటు ఏపీలోని పలు జిల్లాల్లో, ఇటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చలి వణికిస్తున్న వేళ హైదరాబాద్ నగరవాసులకు ఇది ఊరటనిచ్చే వార్త.



రాష్ట్రవ్యాప్తంగా కనిష్ట ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని %×వీణ% హైదరాబాద్ తెలిపింది. కుమురం భీమ్ జిల్లాలో బుధవారం 12 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది.

జనవరి 18 వరకు ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుందని హైదరాబాద్ అంచనా వేసింది. అయితే, ఉదయం వేళల్లో పొగమంచు, మబ్బుగా ఉండే పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది. రాష్ట్రంలో ఎక్కువ శాతం పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది.

మన్యంలో గజ గజ

ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు మన్యం జిల్లాలో చలి వణికిస్తోంది. జి.మాడుగులలో బుధవారం 10.7 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. జీకే వీధి, డుంబ్రిగూడలో 11.3, చింతపల్లిలో 11.5, అరకు లోయలో 12.0 పాడేరులో 13.0 డిగ్రీల సెల్సియస్ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏజెన్సీ ప్రాంతంలో గత 15 రోజులుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం పదిన్నర గంటల వరకు దట్టంగా కురుస్తున్న పొగమంచు రాకపోకలకు అంతరాయం కలిగిస్తోంది. ప్రజలు చలి మంటలు కాగుతూ ఉపశమనం పొందుతున్నారు.

# తండ్రిని చంపేసిన కొడుకు..

మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలో దారుణం చోటుచేసుకుంది. ఇంట్లో తల్లీకూతుళ్లకు మధ్య చీర విషయంలో చోటుచేసుకున్న గొడవ.. తండ్రిని బలి తీసుకుంది. అయితే.. ఆ తండ్రిని చంపేసింది ఆ తల్లో లేదా కూతురో కాదు.. ఈ గొడవకు ఏమాత్రం సంబంధంలేని కొడుకు. అదేంటీ.. తల్లీబిడ్డల మధ్య గొడవ జరిగితే.. తండ్రిని కొడుకు చంపటమేంటీ.. అని డౌటనుమానం వచ్చిందా.. అయితే.. ఈస్టోరీ చదవాల్సిందే.

సంక్రాంతి పండుగ.. ఇంటిల్లిపాది సంతోషంగా సంబరాలు చేసుకుంటున్నారు. ఆ ఇంట్లోనూ కూతురు, కుమారులు, తల్లిదండ్రులు కలిసి గట్టిగానే దావత్ చేసుకున్నారు. అంతా బాగానే జరిగిందనుకునే సమయంలో పండుగ తెల్లారి.. తల్లీకూతుళ్లు మాట్లాడుకునే సమయంలో ఓ చీర గురించి ప్రస్తావన వచ్చింది. ఆడవాళ్లకు కోట్లు కోట్లు డబ్బులున్నా.. పెద్ద పెద్ద బిల్డింగులున్నా.. భర్త ఎంత మంచోడైనా.. పెద్దగా సంతృప్తి ఉండదు కానీ.. ఒంటి నిండా బంగారం, బీరువా నిండా చీరలు ఉంటే మాత్రం ఆ సంతోషమే వేరు. అలాంటి చీర విషయంలో తల్లీకూతుళ్లకు మధ్య చిన్నగా బేధాభిప్రాయం వచ్చింది. ఇంకేముంది.. అది కాస్త మాటా మాటా పెరిగి పెద్ద గొడవకు దారి తీసింది. ఎంత దూరం వెళ్లిందంటే.. తండ్రి ప్రాణం పోయేంతా వరకూ వచ్చింది. అయితే.. ఆ తండ్రి ప్రాణం తీసింది.. మాత్రం ఆ తల్లో కూతురో కాదు.. కొడుకు..!

మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని పెద్దమ్మ కాలనీలో హన్మంతు (50), పెద్దమ్మ దంపతులు నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. మంగళవారం రోజున (జనవరి 14న) ఇంట్లో సంక్రాంతి దావత్ గట్టిగానే చేసుకున్నారు. అయితే.. బుధవారం (జనవరి 15న) రోజున మాత్రం తల్లి, కుమార్తెకు మధ్య చీర విషయంలో గొడవ తలెత్తింది. తల్లీకూతుళ్లు గొడవపడుతుంటే.. ఇంట్లోనే ఉన్న తండ్రి హన్మంతు, పెద్ద కుమారుడు నర్సింహా సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఇద్దరూ మాట వినకపోవటంతో.. హన్మంతు కాస్త గట్టిగానే మందలించాడు.

ఈ క్రమంలోనే.. హన్మంతుకు, నర్సింహకు మధ్య వాగ్వాదం జరిగింది. ఒకరిపై ఒకరు మాటలు వదులుకున్నారు. అది కాస్త ఘర్షణకు దారి తీసింది. మద్యంమత్తులో ఉన్న నర్సింహ.. కోపావేశంలో తండ్రిపై రోకలిబండతో దాడి చేశాడు. ఈ దాడిలో హన్మంతుకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు 108కు సమాచారం ఇవ్వటంతో.. హుటాహుటిన సంఘటనా స్థలానికి అంబులెన్స్ వచ్చింది. హన్మంతును పరీక్షించిన 108 సిబ్బంది.. అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

విషయం తెలిసి ఘటనా స్థలికి చేరుకున్న శామీర్‌పేట పోలీసులు.. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని.. పంచనామా నిర్వహించారు. శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. నిందితుడు నర్సింహను అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. వెంటనే అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

# డబుల్ మర్డర్ కేసులో మరో ట్విస్ట్..

**మరో యువకుడితోనూ బిందు లవ్ ట్రాక్**

హైదరాబాద్ నార్సింగి జంటహత్యలు నగరాన్ని ఉలిక్కిపడేలా చేశాయి. రెండ్రోజుల క్రితం మృతదేహాలను గుర్తించగా.. ఈ కేసులో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ముగ్గురు పిల్లల తల్లి అయిన మృతురాలు.. ఒకే సమయంలో ఇద్దరితో లవ్ ట్రాక్ నడిపినట్లు పోలీసులు గుర్తించారు. దాంతో పాటు తాజాగా.. వ్యభిచారం కోణం కూడా వెలుగులోకి వచ్చింది.

సంక్రాంతి పండ వేళ హైదరాబాద్ నార్సింగి పరిధిలోని పుప్పాల్‌గూడ అనంత పద్మనాభస్వామి ఆలయ గుట్టల వద్ద జంట హత్యలు కలకలం రేపిన సంగతి తెలిసిందే. జనవరి 14న ఉదయం స్థానికులు కొందరు గుట్టపై నుంచి గాలిపటాలు ఎగరేస్తుండగా.. ఓ వ్యక్తి మృతదేహాన్ని గుర్తించి షాక్‌కు గురైయ్యారు. భయాందోళనకు గురై వెంటనే పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు.. ఆ యువకుడి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో క్లూస్ కోసం కొద్ది దూరం వెళ్లగా.. అక్కడ మరో మహిళ డెడ్‌బాడీ కూడా కనిపించింది. తలపై బండరాయితో మోది ఇద్దరిని అత్యంత దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు.

కాగా, ఈ జంట హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. మృతులు మధ్యప్రదేశ్ రాష్టానికి చెందిన అంకిత్ సాకేత్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన బిందుగా గుర్తించారు. అంకిత్ నానక్‌రామమ్‌గూడలో నివాసం ఉంటూ హౌజ్ కీపర్‌గా పని చేస్తున్నాడు. బిందు వనస్థలిపురంలో నివాసం ఉంటున్నట్లు తెలిసింది. అయితే బిందుకు అప్పటికే ఓ వ్యక్తితో పెళ్లి కావటమే కాకుండా ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ఆ తర్వాత అంకిత్‌తో వివాహేతర సంబంధం పెట్టుకోవటమే కాకుండా అదే సమయంలో మరో యువకుడితోనూ బిందు లవ్ ట్రాక్ నడిపినట్లు పోలీసుల ప్రైమరీ ఇన్వెస్టిగేషన్‌లో తేలింది.

తాజాగా.. మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. క్రైమ్ స్పాట్‌లో వారి ఒంటిపై కత్తిపోట్లు, ముఖంపై రాయితో కొట్టిన ఆనవాళ్లను పోలీసులు గుర్తించారు. ఈనెల 11న రెండు జంట హత్యలు జరిగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. బిందుతో సాకేత్ వ్యభిచారం చేపించినట్లు తెలిసింది. అందుకే ఆమెను ఈ నెల 8న ఎల్బీనగర్ నుంచి నానక్‌రామ్‌గూడకు తీసుకొచ్చినట్లు సమాచారం. అక్కడే బిందును తన స్నేహితుల రూమ్‌లో ఉంచి వ్యభిచారం చేయించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఆమెతో లవ్ ట్రాక్ నడిపిన వ్యక్తికి ఈ విషయం తెలిసి హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

అనంత పద్మనాభస్వామి ఆలయ గుట్టల వద్ద ఇద్దరూ ఉండటాన్ని గమనించిన సదరు వ్యక్తి ఇద్దరిని కత్తితో పొడవటమే కాకుండా బండరాయితో మోదీ కిరాతకంగా హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ మేరకు పోలీసులు ముగ్గురు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. త్వరలోనే హత్యలకు గల పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

# కోహ్లీ రెస్టారెంట్‌లో అమ్మాయికి వింత అనుభవం..

దేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లాంటి మెట్రో సిటీస్‌లో వన్8 కమ్యూన్ పేరుతో లగ్జరీ రెస్టారెంట్లు ఉన్నాయి. కాగా.. హైదరాబాద్‌లో ఈ రెస్టారెంట్ పెట్టి చాలా రోజులే అవుతున్నా.. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దానికి కారణం.. ఓ అమ్మాయికి ఎదురైన వింత అనుభవానికి సంబంధించిన పోస్ట్ వైరల్ కావటమే. టీమిండియా స్టార్ క్రికెటర్.. రన్ మెషిన్ అని, కింగ్ అని, గోట్ అని అభిమానులు ప్రేమగా పిలుచుకునే విరాట్ కోహ్లీకి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. అయితే.. విరాట్ కోహ్లీ ఆటపరంగా ఎంతో ఫేమస్సో.. ఆయన చేసే యాడ్స్, చేసే వ్యాపారాలు, ఫిట్ నెట్ లాంటి అంశాల ద్వారా కూడా అంతే ఫేమస్. కాగా.. విరాట్ కోహ్లీ హోటల్ బిజినెస్‌లో భాగంగా.. బెంగళూరు, హైదరాబాద్ లాంటి మెట్రో నగరాల్లో వన్8 పేరుతో లగ్జరీ రెస్టారెంట్ పెట్టిన విషయం తెలిసిందే. కాగా.. హైదరాబాద్‌లో హైటెక్ సిటీలోని నాలెడ్జ్ సిటీలో ఉన్న 'వన్8' కమ్యూన్ గత కొన్ని రోజులుగా వార్తల్లో నిలుస్తూ వస్తోంది. ఈ వన్8 కమ్యూన్ పెట్టి చాలా రోజులే అవుతున్నప్పటికీ.. ఓ అమ్మాయి పెట్టిన పోస్ట్.

# ప్రయాణికులకు బిగ్ అలర్ట్

సంక్రాంతి పండక్కి వరుసగా సెలవులు రావడంతో హైదరాబాద్ నుంచి ప్రజలకు వారి సొంతూళ్లకు వెళ్లారు. సెలవులు అయిపోవడంతో పల్లె విడిచి తిరిగి నగర బాట పట్టారు. దీంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రద్దీ పెరిగింది. పంతంగి టోల్ ప్లాజా వద్ద కి.మీ మేర వాహనాలు బారులు తీరాయి. ట్రాఫిక్ జాం కావటంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రయాణాలు సాగించేవారు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకోవాలని పోలీసులు చెబుతున్నారు.


సంక్రాంతి పండుక్కి హైదరాబాద్ విడిచి సొంతూళ్లకు వెళ్లినవారు తిరుగ పయనమయ్యారు. రేపట్నుంచి స్కూళ్లు ప్రారంభం అవుతుండటంతో నగర వాసులు పట్నం బాటపట్టారు. ఈ క్రమంలో ఏపీ నుంచి హైదరాబాద్‌కు వస్తున్న వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పంతంగి టోల్‌ప్లాజా వద్దకు భారీగా వాహనాలు చేరుకుంటున్నాయి. పంతంగి టోల్‌ప్లాజాలోని 12 టోల్ బూత్‌ల ద్వారా ఏపీ నుంచి తెలంగాణకు వస్తున్న వాహనాలను అనుమతిస్తున్నారు. వాహనాల రద్దీ పెరగటంతో టోల్ ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. దీంతో వాహనాలు నెమ్మదిగా ముందుకు కదులుతున్నాయి. ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా పోలీసులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు.

కాగా, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రయాణాలకు సిద్ధం కావాలని వాహనదారులకు పోలీసులు సూచిస్తున్నారు. ఈరోజు రాత్రికల్లా రద్దీ విపరీతంగా పెరిగే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ విషయాలను గమనించాలని కోరుతున్నారు. విజయవాడ-హైదరాబాద్ వైపే కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచిస్తున్నారు. గుంటూరు, ప్రకాశం, నెల్లూరు తదితర జిల్లాల ప్రజలు నాగార్జున సాగర్- హైదరాబాదాద్ హైవేలో ప్రయాణాలు సాగించాలని చెబుతున్నారు. ఇక పంతంగి టోల్ ప్లాజా వద్ద వెయిట్ చేయకుండా చిట్యాల, రామన్నపేట, వలిగొండ, భువనగిరి, ఘట్‌కేసర్ మీదుగా ఓఆర్ఆర్ చేరుకోవచ్చునని పోలీసులు సూచిస్తున్నారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లోని బస్టాండ్లలో, రైల్వే స్టేషన్లలో రద్దీ విపరీతంగా పెరిగింది. పండక్కి సొంతూళ్లకు వచ్చిన వారంతా తిరుగుపయనమవడంతో విజయవాడ బస్టాండ్, రైల్వే స్టేషన్‌లో రద్దీ ఒక్కసారిగా పెరిగింది. వేల సంఖ్యలో ప్రయాణికులు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లకు చేరుకుంటున్నారు.

వేగుచుక్క
సేవిత ప్రజల గొంతుక...





# ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌పై అప్‌డేట్ ఇచ్చిన నీల్ సతీమణి

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే.అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31వ ప్రాజెక్ట్ ఇది పట్టాలెక్కబోతుంది. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలోనే మూవీకి సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ని పంచుకుంది దర్శకుడు ప్రశాంత్ నీల్ సతీమణి లిఖిత రెడ్డి. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్‌లో రాసుకోస్తూ.. వైట్ బోర్డు బయటకు వచ్చిందంటే ఆయన స్క్రిప్ట్ వర్క్ పూర్తి స్థాయిలో జరుగుతుందని మాకు తెలుసని అర్థం. ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ త్వరలోనే ప్రారంభమవుతుందని తెలిపింది. దీనికి రేరింగ్‌టురోర్, వర్క్‌ఫ్రమ్‌హెూం అనే హ్యాష్‌ట్యాగ్స్‌లను లిఖిత రెడ్డి జత చేసింది. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో వైరల్‌గా మారింది.





# తెరపై అద్భుతంగా ఉందే

రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమాలో నానా హైరానా పాట లేదని అంతా షాక్ అయిన సంగతి తెలిసిందే. ఇన్ ఫ్రా రెడ్ టెక్నాలజీ కావడంతో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, త్వరలోనే యాడ్ చేస్తామని యూనిట్ ప్రకటించింది. కానీ చెప్పిన టైం కంటే ముందే ఆ పాటను టీం యాడ్ చేసింది. డ్యామేజ్ కంట్రోల్‌లో భాగంగా ఈ పాటను యాడ్ చేసినట్టుగా కనిపిస్తోంది. మరి ఈ పాట అయినా సినిమా మీద నెగెటివిటీని తప్పిస్తుందా? అన్నది చూడాలి.

రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ మీద వస్తున్న ట్రోలింగ్, నెగెటివిటీని అందరూ చూస్తూనే ఉన్నారు. గేమ్ ఛేంజర్ మూవీ పర్వాలేదనిపించేలా ఉన్నా కూడా.. యాంటీ ఫ్యాన్స్ మాత్రం దారుణంగా ఏకిపారేస్తున్నారు. ఇక దిల్ రాజు ఎంతో ఖర్చు భారీగా సినిమాను నిర్మిస్తే.. దాన్ని మొదటి రోజే పైరసీ చేసి పారేశారు. ఇక 75 కోట్లు పెట్టి పాటల్ని గ్రాండియర్‌గా శంకర్ తీశాడు. అందులో నా నా హైరానా పాటను థియేటర్లో చూపించలేదు. సాంకేతిక కారణాల వల్ల ఆ పాటను యాడ్ చేయలేకపోయామని, 14వ తేదీ నుంచి మళ్లీ జోడిస్తామని యూనిట్ ప్రకటించింది.

కానీ చిత్రయూనిట్ వెంటనే తేరుకుంది. జరుగుతున్న నష్టాన్ని కొంతైనా భర్తీ చేద్దామని వెంటనే నా నా హైరానా పాటను యాడ్ చేశారు. ప్రస్తుతం ఈ పాటతో కలిసి సినిమాను ప్లే చేస్తున్నారు. ఆడియెన్స్ ఈ పాటను చూసి బాగానే ఎంజాయ్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. రామ్ చరణ్ కియారా లుక్స్, కెమిస్ట్రీ, రొమాంటిక్ స్టెప్స్ అదిరిపోయాయ్ అని అంటున్నారు. ఈ పాటను తెరపై చూస్తుంటే కన్నులవిందుగా ఉందని అంటున్నారు.

స్క్రీన్ మీద ఈ నా నా హైరానా పాట చూస్తుంటే ఇంకా ఎక్కేస్తోందంటూ కామెంట్లు పెడుతున్నారు. పాటల పిక్చరైజేషన్ అదిరిపోయిందని అంతా పొగుడుతున్న సంగతి తెలిసిందే. రామ్ చరణ్ యాక్టింగ్, యాక్షన్ సీక్వెన్స్, పాటలు ఇలా అన్నీ ఆడియెన్స్‌ను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇక మొదటి రోజు యాంటీ ఫ్యాన్స్ చేసినట్టు మరీ అంత బ్యాడ్ లేదని మెల్లిగా పాజిటివ్ మౌత్ టాక్ వచ్చేస్తోంది. ఇక ఇలానే గ్రౌండ్ లెవెల్లోకి గేమ్ ఛేంజర్ మౌత్ టాక్ వెళ్తే.. లాంగ్ రన్‌లో ఈ మూవీ గట్టెక్కే ఛాన్స్ ఉంటుంది. ఇప్పటికే డాకు మహారాజ్ బరిలోకి దిగింది. ఈ మూవీకి కాస్త పాజిటివ్ టాకే వస్తోంది. బాలయ్యను చాలా స్టైలీష్‌గా చూపించాడని, మేకింగ్ నెక్స్ట్ లెవెల్లో ఉందని అంటున్నారు. బాబీ ఈ మూవీతో స్టాండర్డ్స్ సెట్ చేశాడని చెబుతున్నారు. వరుసగా బాలయ్య హిట్లు కొడుతున్నాడని ఫ్యాన్స్ ఇప్పటికే సందడి చేస్తున్నారు.

# కాలికి గాయమైందంటూ పోస్ట్

రష్మిక మందన ప్రస్తుతం నెట్టింట్లో ఓ పోస్ట్ వేసింది. తన కాలికి గాయమైందంటూ చెప్పేసింది. జిమ్‌లో వర్కౌట్లు చేస్తుండగా ఇలా జరిగినట్టుగా తెలిపింది. ఇప్పుడు నేను రెస్ట్ మోడ్‌లో ఉన్నాను. త్వరలోనే తామ, సికందర్, కుబేర సెట్‌లోకి వస్తాను. ఇలా జరిగినందుకు, ఆలస్యం అవుతున్నందుకు నా దర్శకులు నన్ను క్షమించండి.. నా కాలు సెట్ అయిన తరువాత నేను వస్తాను అని చెప్పుకొచ్చింది. ఇక నెట్టింట్లో రష్మిక వేసిన పోస్ట్ ఇప్పుడు వైరల్ అవుతోంది.

రష్మిక మందన ప్రస్తుతం ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ అంటూ తిరుగుతూనే ఉంది. ఇంత బిజీగా ఉన్న రష్మికకు ఆ దేవుడు స్పీడ్ బ్రేకర్ వేసినట్టుగా కనిపిస్తోంది. జిమ్‌లో వర్కౌట్లు చేస్తుండగా రష్మిక కాలుకి గాయం అయినట్టుగా తెలుస్తోంది. ఈ మేరకు రష్మిక పోస్ట్ వేసింది. తన కాలుకి గాయమైనట్టుగా కొన్ని రోజులు రెస్ట్ తీసుకోవాల్సి వస్తుందని, కాలు సెట్ అయ్యాక మళ్లీ సెట్‌లోకి వస్తాను.. ఇలా లేట్ అవుతున్నందుకు నన్ను క్షమించండి అని దర్శకుల్ని వేడుకుంది.

అసలే రష్మిక ప్రస్తుతం యానిమల్, పుష్ప 2 బ్లాక్ బస్టర్‌లతో జోరు మీదుంది. నేషనల్ వైడ్‌గా రష్మిక దుమ్ములేపేస్తోంది. బాలీవుడ్‌లోనూ రష్మిక మంచి ఆఫర్లను పట్టేస్తోంది. ఇప్పుడు సల్మాన్ ఖాన్ సికందర్ చిత్రంలో రష్మిక హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగులో కుబేర, గర్ల్ ఫ్రెండ్ అనే చిత్రాలను చేస్తోంది. తమిళంలోనూ ప్రాజెక్టులను పట్టేస్తోంది. ఇలాంటి బిజీ టైంలో రష్మిక కాలికి గాయమైందట. రష్మిక ప్రస్తుతం బెడ్ రెస్ట్‌లో ఉంటోంది.

ఇదే నాకు హ్యాపీ న్యూ ఇయర్.. నాకు నేనుగా నాకు పవిత్రమైన జిమ్ ఏరియాలోనే గాయం చేసుకున్నాను.. ఇక నెక్స్ట్ కొన్ని వారాలో నెలలో అది ఆ దేవుడికే తెలియాలి.. కానీ రెస్ట్ మోడ్‌లోనే ఉండాల్సి వస్తుంది.. అంతా బాగాయ్యాక తామ, సికందర్, కుబేర సెట్స్ మీదకు వస్తాను.. ఇలా ఆలస్యం అవుతున్నందుకు నన్ను నా దర్శకులు క్షమించండి.. నా లెగ్ యాక్షన్‌కు ఎప్పుడు రెడీగా ఉంటుందో.. అప్పుడు వస్తాను అని రష్మిక చెప్పేసింది.

మొత్తానికి రష్మిక స్పీడుకి బ్రేక్ పడ్డట్టు అయింది. రష్మిక వల్లే ఈ రంజాన్‌కు రావాల్సిన సికందర్ విడుదల ఏమైనా తేడా కొడుతుందా? అన్నది చూడాలి. ఇక కుబేర సినిమా షూటింగ్ అయితే అలా జరుగుతూనే వస్తోంది. మరి రష్మిక దెబ్బకు కుబేర షూటింగ్ కూడా వాయిదా పడేలా ఉంది. రష్మిక మొత్తానికి ఇలా అయినా కాస్త రెస్ట్ తీసుకుంటూ చిల్ అయ్యేట్టుగా ఉంది.

# తల పట్టుకున్న అనిల్ రావిపూడి



సంక్రాంతికి వస్తున్నాం మూవీ జనవరి 14న రాబోతోంది. ఈ మేరకు శనివారం నాడు మ్యూజికల్ ఈవెంట్ నిర్వహించారు. ఇందులో కమెడియన్ వీటీవీ గణేష్ మాట్లాడుతూ.. అనిల్ రావిపూడిని ఇరుకున పెట్టేశాడు. దళపతి విజయ్ చివరి సినిమాను చేయమని అనిల్ రావిపూడిని అడిగాడట. కానీ అనిల్ రావిపూడి రీమేక్ చేయను అని చెప్పేశాడట. అలా ఇప్పుడు విజయ్ 69వ సినిమా భగవంత్ కేసరి రీమేక్ అని అందరికీ తెలిసిపోయింది.


సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషన్స్ ఎంత స్వింగులో జరుగుతున్నాయో అందరికీ తెలిసిందే. కొందరికి ఈ ప్రమోషన్స్ బాగున్నాయని అనిపిస్తుంటే.. ఇంకొంత మందికి మాత్రం క్రింజ్‌లా అనిపిస్తోంది. ఇక ఈ చిత్రం కోసం వెంకీ మామ, అనిల్ రావిపూడి బాగానే కష్టపడుతున్నారు. ప్రమోషన్స్‌లో కొత్త కొత్త పద్దతుల్ని ప్రయోగిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మ్యూజికల్ ఈవెంట్ శనివారం సాయంత్రం జరిగింది. ఈ వేడుకలో అనిల్ రావిపూడికి స్టేజ్ మీదే వీటీవీ గణేష్ షాక్ ఇచ్చాడు.

అనిల్ రావిపూడి ఇంత వరకు దాచుకుంటూ వచ్చిన సీక్రెట్‌ను బయటపెట్టేశాడు. దళపతి 69 అనేది భగవంత్ కేసరి రీమేక్ అని రూమర్లు వస్తూనే ఉన్నాయి. ఈ విషయాన్ని అనిల్ రావిపూడి వద్ద ప్రస్తావిస్తే తెలివిగా తప్పించుకుంటూనే వచ్చాడు. విజయ్‌ను డైరెక్ట్ చేసే ఛాన్స్ వచ్చినా కూడా ఎందుకు వదిలేసుకున్నావ్ అని అడిగితే.. కూడా చాలా తెలివిగా సమాధానం ఇస్తూనే వచ్చాడు. కానీ ఇంత వరకు ఆ వార్తలను అనిల్ రావిపూడి నిజమే అని చెప్పలేదు.

తాజాగా వీటీవీ గణేష్ మాత్రం ఆ విషయాలన్ని స్టేజ్ మీద అలా చెప్పేశాడు. భగవంత్ కేసరి రీమేక్‌గా దళపతి 69 రాబోతోందని సీక్రెట్ చెప్పేశాడు. ఆ టీం ఇంకా రీమేక్ అని చెప్పలేదు.. ఆ టాపిక్ చెప్పకండి అని అనిల్ రావిపూడి అంటున్నా కూడా వీటీవీ గణేష్ మాత్రం వినలేదు. వీటీవీ గణేష్ తాను చెప్పాలని అనుకున్నదంతా చెప్పేశాడు. విజయ్ ఆ మూవీని ఐదు సార్లు చూశాడట.. అసలు ఆ మూవీలో ఏముందా? అని తాను అనుకుని మళ్లీ చూశాడట. ఆ సినిమాలో తాను కూడా నటించాను అని తెలిపాడు. ఆ సినిమాను మళ్లీ చూస్తే.. బాగానే తీశాడు అని అనిపించిందట.

అలా వీటీవీ గణేష్ మాట్లాడుతూ ఉంటే.. స్టేజ్ మీద తల పట్టుకుని కూలిపోయాడు అనిల్ రావిపూడి. విజయ్ తన చివరి సినిమాను డైరెక్ట్ చేసే ఛాన్స్ అనిల్ రావిపూడికి ఇచ్చినా కూడా వద్దని వచ్చేశాడు.. రీమేక్ చేయను అని చెప్పి వచ్చేశాడు అని వీటీవీ గణేష్ తెలిపాడు. కానీ మధ్యలోనే దూరి అనిల్ రావిపూడి క్లారిటీ ఇచ్చాడు. నేను అలా చేయను అని చెప్పి రాలేదు.. రీమేక్ చేయను అని చెప్పా.. అక్కడ జరిగింది వేరు అంటూ అనిల్ రావిపూడి దాట వేసే ప్రయత్నం చేశాడు.

# మల్టీప్లెక్సుల్లో పాప్ కార్న్ ధరపై బ్రహ్మాజీ ట్వీట్..



మల్టీప్లెక్సుల్లో సినిమా టికెట్ రేట్ల కంటే అక్కడ పాప్ కార్న్, కూల్ డ్రింక్స్ రేటే ఎక్కువగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఈ రేట్ల మీద అందరూ కౌంటర్లు, మీమ్స్ వేస్తుంటారు. కానీ వాటికి అంత రేట్ ఎందుకు? అని ఏ ఒక్కరూ ప్రశ్నించరు. ప్రభుత్వాలు కూడా చూసీ చూడనట్టే ఉంటాయి. సినిమా టికెట్ రేట్ల మీద జరిగినంత చర్చ వాటి మీద జరగదు. తాజాగా బ్రహ్మాజీ ఈ పాప్ కార్న్ రేట్ల మీద కౌంటర్లు వేశాడు.

అందరూ సినిమా టికెట్ రేట్ల గురించి మాట్లాడుతూ ఉంటారు. కానీ వాటిని మించి పాప్ కార్న్ రేట్లు ఉంటాయన్న సంగతి తెలిసిందే. చాలా మందికి పాప్ కార్న్ తింటూ సినిమా చూడటం అలవాటు. అలా అలవాటు చేసింది కూడా ఈ మల్టీప్లెక్స్ కల్చరే. ఈ మల్టీప్లెక్సుల్లో సినిమా టికెట్ కొనేటప్పటి కంటే పాప్ కార్న్ కొనేటప్పుడు చుక్కలు కనిపిస్తుంటాయి. సింగిల్ స్క్రీన్‌లలో ఈ రేంజ్ దోపిడీ అయితే ఉండదు. కానీ మల్టీ ప్లెక్సుల్లో కనీసం వాటర్ బాటిల్ కొనేందుకు కూడా వెనుకాడాల్సి వస్తుంటుంది.

శ్రీ విష్ణు సామజవరగమన సినిమాలో మల్టీప్లెక్సు దోపిడీ, మధ్య తరగతి వాడు అక్కడి వెళ్తే ఎలా ఉండాల్సి వస్తుంది అనే దాన్ని ఎంతో ఫన్నీగా చూపించాడు. అది కామెడీ సీన్‌గా అనిపించినా అదే నిజం. ఇక ఇప్పుడు తాజాగా బ్రహ్మాజీ ఈ పాప్ కార్న్ రేట్ల మీద కౌంటర్లు వేశాడు. మూడు పాప్ కార్న్‌లు, ఓ డ్రింక్ తీసుకుంటే ఏకంగా రూ. 1300 అవుతోంది అంటూ నోరెళ్లబెట్టేశాడు. అయితే ఈ ట్వీట్ మీద ఓ నెటిజన్ కామెంట్ చేశాడు.

మీకేంటి.. మీరు వాటిని కొనుక్కుని తినే గలిగే స్థాయి ఉంటుంది.. అందుకే నేను మల్టీ ప్లెక్సుల్లోకి వెళ్లడమే మానేశాను అని కామెంట్ చేశాడు. ఇక్కడ కొనగలిగే స్థాయి గురించి కాదు.. వాటికి అంత డబ్బు పెట్టాల్సిన అవసరం లేదు.. అది అంత వర్త్ కాదు అని అంటున్నా అని బ్రహ్మాజీ రిప్లై ఇచ్చాడు.

హైదరాబాద్‌లో ఏఎంబీలో చాలా తక్కువగా ఉంటుంది.. థియేటర్ కూడా ఎంతో లగ్జరీగా ఉంటుంది.. అక్కడ ఈ పాప్ కార్న్ రేట్లు కూడా చాలా తక్కువగా ఉంటుంది అని ఓ నెటిజన్ ట్వీట్ వేస్తే.. నాకు ఫేవరేట్ ఏఎంబీనే అని బ్రహ్మాజీ రిప్లై ఇచ్చాడు. మరి పాప్ కార్న్ రేట్ల మీద ప్రభుత్వం దృష్టి పెట్టదా? వాటిని పట్టించుకోదా? ప్రతీ సారి టికెట్ రేట్ల మీద చర్చలు జరుగుతుంటాయి కానీ ఈ పాప్ కార్న్ రేట్లను మాత్రం గాలికి వదిలేస్తుంటారు. అసలు వాటి వల్లే జనాలు థియేటర్లకు వెళ్లాలంటే భయపడిపోయే పరిస్థితి వచ్చింది.

# ఏఐ మాయ..

ఈ మధ్య ఎక్కడ చూసిన వాడుతున్న టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ). అయితే ఈ టెక్నాలజీని ఉపయోగించి ఒక వీడియో క్రియేటర్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో దివంగత నటి శ్రీదేవి డేటింగ్ వెళ్లినట్లు వీడియో క్రియేట్ చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోను మీరు చూసేయండి.

ఈ మధ్య ఎక్కడ చూసిన వాడుతున్న టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ). అయితే ఈ టెక్నాలజీని ఉపయోగించి ఒక వీడియో క్రియేటర్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో దివంగత నటి శ్రీదేవి డేటింగ్ వెళ్లినట్లు వీడియో క్రియేట్ చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోను మీరు చూసేయండి.

అగ్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మకి శ్రీదేవి అంటే ఎంత ఇష్టమో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తనకి శ్రీదేవి అంటే చాలా ఇష్టమని తనకి పెళ్లి అవ్వకుంటే శ్రీదేవినే చేసుకునేవాడినని చాలాసార్లు చెప్పాడు. అయితే తాజాగా రామ్ గోపాల్ వర్మ ప్రేమని ఒక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్రియేటర్ తన ఏఐ వీడియోతో ముందుకు తీసుకువచ్చాడు. ఇందులో హాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ అందుకున్న ది సబ్‌స్టాన్స్() సినిమాలోని సన్నివేశాన్ని వాడుతూ.. మీరు ఎప్పుడైన బెటర్ వెర్షన్‌గా ఉండాలని కోరుకున్నారా. మరింద అందంగా. మరింత బ్యూటీఫుల్‌గా ఉండాలని కోరుకున్నారా అంటూ డెమి మూర్ వెర్షన్‌లో శ్రీదేవిని ఉంచి.. ఆర్జీవీ మాట్లాడుతున్నట్లుగా వీడియోని క్రియేట్ చేశారు. ఇక ఈ వీడియోలో శ్రీదేవి యంగర్ (సబ్‌స్టాన్స్ తీసుకున్న అనంతరం) వెర్షన్‌లో పెద్ద కూతురు జాన్వీ కపూర్‌ని జోడించారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.



# ‘డాకు’పై ఎస్ ఎస్ కార్తికేయ ట్వీట్..



ఎస్ ఎస్ కార్తికేయ తాజాగా డాకు మహారాజ్ మీద ట్వీట్ వేశాడు. దీంతో నందమూరి ఫ్యాన్స్, మెగా ఫ్యాన్స్ ఆ ట్వీట్ మీద రియాక్ట్ అవుతున్నారు. మరి గేమ్ ఛేంజర్ మీద ఎందుకు ట్వీట్ వేయలేదు అంటూ మెగా ఫ్యాన్స్ నిలదీస్తున్నారు. డాకు మహారాజ్ టీంకు మాత్రం కంగ్రాట్స్ చెప్పడం, గేమ్ ఛేంజర్‌ను వదిలేయడంపై ఇప్పుడు చర్చలు నడుతున్నాయి. కులం పేరు మీదుగా కూడా ట్రోలింగ్ చేసుకుంటున్నారు. డాకు మహారాజ్ మూవీకి ఇప్పుడు నెట్టింట్లో కాస్త పాజిటివ్ టాక్ వస్తోంది. నందమూరి అభిమానులకు ఈ మూవీ విపరీతంగా నచ్చేస్తోంది. జనరల్ ఆడియెన్స్‌కు ఓ మోస్తరుగా పర్వాలేదన్నట్టుగా ఉంటుంది. రెగ్యులర్ రొటీన్ రొట్ట స్టోరీకి బాబీ ఇచ్చిన ఎలివేషన్స్, మేకింగ్ వల్ల సినిమా అందరికీ పర్వాలేదనిపించేలా ఉంటుంది. తమన్ ఆర్ఆర్ సినిమాకు ప్రధాన బలం. గేమ్ ఛేంజర్ మూవీని ట్రోలింగ్ చేసిన సైట్లన్నీ కూడా డాకుని పైకి లేపేస్తున్నాయి. రాజమౌళి తనయుడు ఎస్ ఎస్ కార్తికేయ తాజాగా డాకు మహారాజ్ మీద స్పందించాడు. డాకుకి మంచి రెస్పాన్స్ వస్తోందని వింటున్నాను.. త్వరగా చూడాలని కోరుకుంటున్నాను.. ప్రోమో, టీజర్, ట్రైలర్‌లో బాలయ్య ప్రజెన్స్ అదిరిపోయింది.. బాలయ్యని బాబీ కొత్త అవతారంలో చూపించాడు. బాలయ్యతో తమన్ కాంబో అంటే అదిరిపోవాల్సిందే.. వంశీ కంటిన్యూగా హిట్లు కొడుతూనే ఉన్నాడు అంటూ ట్వీట్ వేశాడు. కార్తికేయ ట్వీట్‌కు నాగవంశీ, బాబీ కూడా స్పందించారు. అయితే కార్తికేయ వేసిన ట్వీట్‌తో మళ్లీ నందమూరి వర్సెస్ మెగా ఫ్యాన్స్ అన్నట్టుగా వార్ జరుగుతోంది. ఇక ఇందులోకి కులం పేరు తీసుకొచ్చి మరీ ట్రోలింగ్ చేసుకుంటున్నారు. కార్తికేయ వేసిన ట్వీట్ మాత్రం ఇరువురు అభిమానుల మధ్య అగ్గి రాజేసేలా ఉంది. గేమ్ ఛేంజర్ రిలీజ్ టైంలో ట్వీట్ వేయకుండా.. ఇలా డాకుకి మాత్రం ట్వీట్ వేయడంతో ఈ రచ్చ మొదలైంది.

కార్తికేయ అయితే ఎన్టీఆర్, రామ్ చరణ్‌లతో ఎంతో సన్నిహితంగా ఉంటాడు. ఆర్ఆర్ఆర్ షూటింగ్ టైంలో, ప్రమోషన్స్ టైంలో కార్తికేయ ఆ ఇద్దరితో ఎంత సరదాగా ఉండేవాడో బిహైండ్ సీన్స్‌లో చూశాం. కానీ ఇప్పుడు కార్తికేయ వేసిన ట్వీట్ వల్ల మెగా, నందమూరి ఫ్యాన్స్ మధ్య మరింత చిచ్చు పెట్టినట్టు అయింది. అసలే ఇప్పటికే గేమ్ ఛేంజర్ మీద అన్ని వర్గాలు కలిసి విపరీతంగా నెగెటివ్ ప్రచారం చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక సంక్రాంతి బరిలో ఇప్పటికే గేమ్ ఛేంజర్, డాకు మహారాజ్‌లు వచ్చేశాయి. జనవరి 14న సంక్రాంతికి వస్తున్నాం రాబోతోంది. ఆ తరువాత ఈ మూడు చిత్రాల్లో ఏది నిలబడుతుందో చూడాలి.